## జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన డిసిపి





**భీమదేవరపల్లి/జనవరి6 (జర్నలిస్ట్ వార్త):** ఈనెల 10న కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలు స్వామివారి కళ్యాణంతో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జాతర బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ సెంట్రల్ డిసిపి కవిత, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మంగళవారం పరిశీలించారు. జాతర సందర్భంగా మల్లారం, అక్కన్నపేట వేలేరు భక్తులకు, రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేశారు. పెట్రోల్ బంక్ పక్కనుంచి వెళ్ళే మార్గం, సాధారణ, ప్రత్యేక అభిషేక దర్శనం క్యూలైన్ల వివరాలు డిసిపికి ఎస్ఐ రాజు వివరించారు. ఈసందర్భంగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇవో కిషన్ రావు, అర్చకులు రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిషప్ కి స్వాగతం తెలియజేసిన మిట్టపల్లి గ్రామ సర్పంచ్ పాట్రూ శరత్ బాబు స్వప్న



**తల్లాడ/జనవరి6(జర్నలిస్ట్ వార్త):** మండలం మిట్టపల్లి గ్రామంలో ముగ్గురు రాజుల మహోత్సవ సందర్భంగా ఖమ్మం బిషప్ తండ్రి కి మిట్టపల్లి గ్రామ సర్పంచ్ పాట్రూ శరత్ బాబు స్వప్న ఘనంగా స్వాగతం పలికి మెమోంటో అందించి శాలువాతో సత్కరించారు.అనంతరం వారు ప్రార్థనలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ముగ్గురు రాజుల మహోత్సవం చాలా గొప్ప కార్యక్రమమని యేసు క్రీస్తు శాంతి సందేశంలో ప్రతి ఒక్కరు నడవాలని దేవుడు ఆశీర్వచనాలు మిట్టపల్లి గ్రామ ప్రజలకు ఉండాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫాదర్ వరప్రసాద్ రాజు సంఘస్తులు సంఘ పెద్దలు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు అన్న ప్రసాదం వితరణ.




**తల్లాడ/జనవరి6(జర్నలిస్ట్ వార్త):** లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ,మంగళవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రత్తి హెూల్ సేల్ మార్కెట్ వద్ద హమాలీలకు అన్నప్రసాదం వితరణ. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు డిస్టిక్ జాయింట్ సెక్రటరీదారా శ్రీనివాసరావు , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు,, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ఈ వారం రోజులు ప్రతిరోజు అన్న ప్రసాదం వితరణ చేయాలని నిర్ణయించినారు. నాలుగవ ప్రత్తి మార్కెట్ దగ్గర కార్మికులకు అన్న ప్రసాదం వితరణ డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి స్పాన్సర్ చేసినారు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి వెంకటనారాయణ రెడ్డి, ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, జి బాలకృష్ణ, తోట మురళి, దాసరి శ్రీను దాసరి నరేష,కేతేపల్లి భాస్కరరావు, పత్తి మార్కెట్ లో గల హమాలి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో స్వర్ణ నంది అవార్డు అందుకున్న మేకల ప్రవీణ్ బాబు యాదవ్.

**ఖమ్మం/జనవరి6(జర్నలిస్ట్ వార్త):**
విజయవాడలో అలపాటి రామారావు అనుముల లక్ష్మణరావు ఫంక్షన్ హాల్ లో నేచర్ యానిమల్ కేర్ సెంటర్ మధుర నగర్ ఖమ్మం పద్మ యాదవ్ ప్రవీణ్ యాదవ్ చేస్తున్న సేవలను గుర్తించిన విశ్వజ్ఞనని ఫౌండేషన్ బొగ్గరపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో స్వర్ణ నంది అవార్డును ప్రవీణ్ యాదవ్ కి సినీ నటుడు బాలాజీ డాక్టర్ త్రిదండి భక్తి సుందర్ మంగల్ మహారాజ్ స్వామీజీ చేతుల మీదగా స్వర్ణనంది అవార్డు సత్కరించినందుకు ఫౌండేషన్ చైర్మన్ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రీ దండి భక్తి సుందర్ మంగల్ మహారాజ్ స్వామీజీ మంగళగిరి మఠం భక్తుల మురళి శ్రీనివాసరావు సినీ నటి పూర్ణిమ దండి రాజేష్ కుమార్ కోమలి సినీ నటుడు బాలాజీ రాధా నాయుడు శ్రీమన్ వేణు శ్రావణ్ విజయ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం కి నేచర్ యానిమల్ కేర్ సెంటర్ తరుపున ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.



# మధురమ్మ ట్రస్ట్ అధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ

## ట్రస్ట్ సేవలు అభినందనీయం: ఎంఇవో సునీతారాణి






**భీమదేవరపల్లి/జనవరి6, (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రం, ముల్కనూర్, మల్లారం, కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కరీంనగర్ జిల్లా హుజురాబాదుకు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు అందజేశారు. మంగళవారం 81 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కొత్తకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారి సునీతారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్న మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షంచారు. ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ 2011 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నానని, గణితము సైన్స్ లలో టాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందిస్తున్నామన్నారు. పదో తరగతిలో స్కూల్ టాపర్స్ కు మండల స్థాయిలో ప్రోత్సాహాలు ఇస్తున్నానని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పదివేల పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

## సిపిఎం వరంగల్ జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య



**నర్సంపేట/జనవరి6(జర్నలిస్ట్ వార్త):**
పోడు సాగు చేసుకుంటున్న రైతులందరికీ వెంటనే హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం వరంగల్ జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నర్సంపేట ఆర్డిఓ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గిరిజనులకుపోడు హక్కు పత్రాలు ఇచ్చారని కొంతమందికి హక్కు పత్రాలు ఆన్లైన్ అయినప్పటికీ వారికి బుక్కులు ఇవ్వలేదని అలాగే భూముల కొలతల్లో అనేక రకాల తేడాలు అలాగే గిరిజనేతర పేదల భూములకు హక్కు పత్రాలు ఇస్తామని కొలతలు చేశారని ఇంతలో ఎన్నికలు ప్రారంభమై అవి ఆగిపోయాయని ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిసిపోతున్నప్పటికీ ఇప్పటివరకు పోడు భూముల ఊసు ఎత్తడం లేదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక రకాలైన వాగ్దానాలు ఇచ్చి వచ్చిన వెంటనే పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని వాగ్దానం చేశారని ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు ఇంకా గ్రామాల్లో పోడు భూములను కొలతలు చేయకుండా ఉన్నాయని వాటిని కొలతలు చేయవలసిన అవసరం ఉందని కొలతలు చేసిన భూములకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని అలాగే గత ప్రభుత్వం బీసీ ఎస్సీ ఇతర పేద రైతుల వాళ్లకు భూమి కొలతలు చేశారని వారందరికీ రైతు భరోసా పథకం అమలు చేసి వారందరికీ రైతు బీమా చెందేటట్లు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తూ పండించిన పంటకు సరైన మద్దతు లేక అప్పులో ఊబిలో కూరుకుపోయిన పోడు రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చే పరిస్థితి లేదని అందులో ప్రధానంగా బీసీ ఎస్సీ ఓసి రైతాంగం నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు వ్యవసాయం చేసి పండించిన పంటలను ఈ దేశ ప్రజల కోసం వెచ్చించడం లేదా అని ఆయన ప్రశ్నించారు పోడు సాగు చేసుకుంటున్న రైతులందరికీ రైతు లాగానే వారికి ప్రభుత్వ పథకాలన్నీ వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు జిల్లాలోని అధికార యంత్రాంగం పోడురైతుల సమస్యల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కొన్ని ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేధింపులే ఉండవని అన్నారని కానీ ఆ పరిస్థితులు లేవని అందుకే ప్రభుత్వం అధికార యంత్రాంగం సమన్వయంతో పోడు రైతులందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే పోడు భూముల్లో హక్కు పత్రాలు ఉన్న గిరిజన రైతులకు కరెంటు సౌకర్యం ఇవ్వడం గాని బ్యాంకు రుణాల మాఫీ ప్రభుత్వ సంక్షమ పథకాల్లో అవకాశం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న హక్కు పత్రాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు సరైన నీటి వసతి లేదని నీటి వసతి లేకపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గిపోయి నష్టాల ఊబిలో వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న రైతులు అప్పుల పాలై భూములను అమ్ముకునే స్థాయికి వెళ్ళిపోతున్నారని ప్రజల చేత ప్రజల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలకు ఈ సమస్యలు పట్టవా అని ఆయన ప్రశ్నించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోడు రైతాంగం ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను విస్మరిస్తున్నారని అందుకే ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇస్లావత్ రవి నాయక్ భూక్య యాకూబ్ సభావత్ భోజ్య సభావట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బడి బస్సు డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు.

### - 147 మంది డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు. - సత్తుపల్లి ఎంవీఐ శ్రీనివాసరావు.









**సత్తుపల్లి/జనవరి6(జర్నలిస్ట్ వార్త):**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం( జనవరి 1 నుంచి 31) లో భాగంగా మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్ ,కల్లూరు, ఏనుకూరు మండలాలకు చెందిన 147 మంది బస్ డ్రైవర్లు, క్లీనర్లు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కొందరు డ్రైవర్లు తమకు బీపీ ,షుగర్, కంటి సమస్యలు ఉన్నట్లు తొలిసారిగా తెలుసుకోగలిగారు. స్థానిక ఎస్విసి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిరికొండ హర్షిత్ బీపీ, సాధారణ పరీక్షలు నిర్వహించారు. హీనా ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ నిర్వాహకులు డాక్టర్ హీరాలాల్ కంటి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేశారు. శ్రీ రాఘవేంద్ర రక్త పరీక్ష కేంద్రం నిర్వాహకులు పాషా షుగర్ పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ ఇందుకు అవసరమైన సహకారం అందజేశారు. అతివేగం, అజాగ్రత్త, సెల్ఫోన్ వాడకం మానండిఅన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు నడుపుతున్న డ్రైవర్లు, క్లీనర్లకు ఎం వీ ఐ శ్రీనివాసరావు, సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావుతో కలిసి బడి బస్సులు నడిపే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. బస్సు నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, అతివేగం, అజాగ్రత్త తగదని హెచ్చరించారు.

ప్రైవేట్ విద్యా సంస్థల సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు , లైన్స్ క్లబ్ నిర్వాహకులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, దారా కృష్ణారావు, గండ్ర సోమిరెడ్డి,రమణ తదితరులు ఈ కార్యక్రమంలో సేవలు అందించిన వైద్యులను, రావాణ శాఖ అధికారులను సత్కరించారు.

# ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర కీలకం

### నర్సింగ్ సూపరింటెండెంట్ ఫ్లోరెన్స్ పద్మ,





**వర్ధన్నపేట/జనవరి6(జర్నలిస్ట్ వార్త):** ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర కీలకమని నర్సింగ్ సూపరింటెండెంట్ ఫ్లోరెన్స్ పద్మ, అన్నారు. మంగళవారం వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి యూనియన్ నాయకులు వైద్యాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్లో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ రామ్మూర్తిని, అలాగే మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహా స్వామిని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ నాయకులు కలిశారు. ఈ సమావేశం ఆసుపత్రి ప్రాంగణంలో జరిగింది.ఈ సందర్భంగా నర్సింగ్ సూపరింటెండెంట్ ఫ్లోరెన్స్ పద్మ, పాల్గొని యూనియన్ ప్రతినిధులను ఆత్మీయంగా స్వాగతించారు. ఆసుపత్రిలో సేవలందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, వారి సేవలను గుర్తిస్తూ యూనియన్ నాయకులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ పరిపాలనా విభాగానికి చెందిన ఏఓ గోవర్ధన్, డీసీహెచ్ఎస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నదీమ్, శ్రవణ్, నర్సంపేట జూనియర్ అసిస్టెంట్ ఉషారాణి, యూడీసీ శ్రీనివాస్, సురేష్, రికార్డ్ అసిస్టెంట్ దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది కూడా ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ తరఫున అధ్యక్షులు కొండేటి మధు, గౌరవాధ్యక్షులు కొండేటి భాస్కర్, కార్యదర్శి దడిగల లక్ష్మణ్ పాల్గొని ఉద్యోగుల సంక్షమ అంశాలపై అధికారులతో చర్చించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆసుపత్రి సేవల వ్యవస్థలో అనివార్య భాగమని, వారి సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తుందని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ

## నారాయణగిరి జెడ్పీహెచ్ఎస్‌లో సడక్ సురక్ష జీవన్ రక్ష మాసోత్సవాలు



**హనుమకొండ బ్యూరో ధర్మసాగర్/జనవరి6 (జర్నలిస్ట్ వార్త):**
సడక్ సురక్ష ఉ జీవన్ రక్ష మాసోత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లా నారాయణగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. బి. రాంధన్ అధ్యక్షతన జరిగింది. హనుమకొండ జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఉదయ్, శ్రావ్యలు ముఖ్య అతిథులుగా హాజరై, కానిస్టేబుల్ శ్రీధర్తో కలిసి విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.విద్యార్థులు రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, రోడ్డుకు ఎడమ వైపునే నడవాలని, జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని సూచించారు. అలాగే పద్దెనిమిది సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని స్పష్టం చేశారు.ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగం ప్రాణాంతకమని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తీరని నష్టం వాటిల్లుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతపై బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ రహదారి భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

### ధర్మసాగర్ పోలీసుల వినూత్న కార్యక్రమం




**హనుమకొండ బ్యూరో ధర్మసాగర్/జనవరి6(జర్నలిస్ట్ వార్త):**జాతీయ రహదారి భద్రతా మాసం సందర్భంగా ధర్మసాగర్ పోలీసులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. శ్రీధర్ రావు ఆదేశాల మేరకు ధర్మసాగర్ సెంటర్‌లో ఆటో డ్రైవర్ల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన అవసరం, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల సంభవించే ప్రమాదాలు, రోడ్ క్రాసింగ్‌ను సక్రమంగా వినియోగించుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే జరిగే ప్రమాదాలు, జరిమానాలు, ప్రాణనష్టాలపై డ్రైవర్లకు స్పష్టమైన వివరణ ఇచ్చారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని పోలీసులు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ధర్మసాగర్ ఎస్ఐ ఎల్. దిలీప్, ధర్మసాగర్ పోలీస్ సిబ్బంది పాల్గొని డ్రైవర్లతో నేరుగా మాట్లాడి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆటో డ్రైవర్ల నుంచి మంచి స్పందనను పొందింది.

## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన జగ్గుతండా సర్పంచ్.



**బయ్యారం/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొని లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఈవోస్ మంజుల,ఉమా పంచాయతీ లబ్ధిదారులు పాల్గొన్నారు.అనంతరం గ్రామ పంచాయతీలోని ఒకటో వార్డులో చెట్లను తొలగించడం, పారిశుధ్య పనులు గ్రామపంచాయితీ సిబ్బంది చేపించారు.

# భూమి పై తప్పుడు ఆరోపణలు సరికాదు

## -న్యాయం చేయాలని తహసీల్దార్ కు వినతి

**రాయపర్తి/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**




మా భూమిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కావాలని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన ఘటన మంగళవారం జరిగింది. బాధితుడు పనస మధు కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శివరామపురం(ఆర్ అండ్ ఆర్ కాలనీ) లోని సర్వే నెంబర్ 177, 175, 195 లో అన్ని పత్రాలు సరిగా చూసుకొని డీ ఏ సర్వే చేయించుకుని 26.5 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కావాలని కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నాలుగు సార్లు సర్వే చేపించమన్నారు. అందులో ప్రభుత్వ భూమిని కలుపుకున్నారని తమపై కావాలని బురదచల్లే ప్రయత్నాలు చెయ్యడం సరికాదన్నారు. ఈ భూమిలో కొంత మచ్చ ఉమారాణి కొనుగోలు చెయ్యగా ఆమె భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడం తో ఆయన పేరు లాగి బదనాం చేసే ప్రయత్నం చెయ్యడం సరికాదన్నారు. ఎలాంటి సంబంధం లేని వారిని ఇందులోకి లాగడం విచారకరం అన్నారు. ఎ విధమైన అక్రమం జరగనప్పటికీ తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. గతంలో నాలుగు సార్లు భూమిని కొలిపించిన తాము మరోసారి కొలిపించేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కావాలని ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగించడం సరికాదన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్ కు విన్నవించుకున్నారు. ఏడీ సర్వే కు పంపించి సర్వే చేయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని తెలిపారు.

# మండల అధికారులను కలసిన సర్పంచ్ భూక్య శ్రీదేవిసమ్మయ్య



**రాయపర్తి/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**



మండలంలోని బాల్ నాయక్ తండ సర్పంచ్ గా ఇటివల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రాజేందర్ ను కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం సర్పంచ్ శ్రీదేవి సమ్మయ్య దంపతులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా వీరన్న,భూక్యా సురేష్, యాకుబ్,గుగులోత్ దేవెందర్, సూర్యం,భూక్యా వెంకటేష్,గుగులోత్ రామన్న,భూక్యా జుమ్మిలాల్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఎస్ఆర్ ఫౌండేషన్ నిత్యావసరాలు



**రాయపర్తి/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కల్పగిరి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం బిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొగెల్లి సంపత్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, 5 కేజీల ఆయిల్ క్యాన్ ను అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, కొలన్ పల్లి మాజీ పిఎసిఎస్ చైర్మన్ సోమేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల గౌడ సంఘం అధ్యక్షులు పులి సోమయ్య గౌడ్, పూస వెంకటేశం, ఎండి బషీర్, హుస్సేన్, ఉడుత గట్టుమల్లు తదితరులు పాల్గొన్నారు.

## హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన పోలీస్ అధికారులు




**రాయపర్తి/జనవరి6(జర్నలిస్ట్ వార్త)**
:మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన కొండ వీరస్వామి (60) దారుణ హత్యకు గురయ్యాడు.హత్య జరిగిన ప్రాంతాన్ని మంగళవారం వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి అంబటి పరిశీలించారు.చుట్టుపక్కల ఉన్న రైతులను, గ్రామస్తులతో మాట్లాడి కొండ వీరస్వామి హత్యకు సంబంధించిన వివరాలను సేకరించారు.వారి వెంట వర్ధన్నపేట సీఐ శ్రీనివాస రావు, ఎస్ ఐ రాజేందర్ ఉన్నారు.

### 72 వసంతాలు పూర్తి చేసుకున్న ఖమ్మం జిల్లా..

## 51 మంది కలెక్టర్లు ప్రస్థానం...




**ఖమ్మం/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**ఖమ్మం జిల్లా ఆవిర్భవించి 72 పూర్తి అయిన సందర్భంగా జిల్లా పరిపాలన ప్రస్థానం ను అధికారులు గుర్తు చేసుకున్నారు.1953 అక్టోబర్ 1 ఖమ్మం జిల్లా ఏర్పడగా,ఇప్పటివరకు 51 మంది కలెక్టర్లు జిల్లాకు తమ సేవలు అందించారు. ఖమ్మం జిల్లా కు తొలి కలెక్టర్ గా జి వి భట్ భాధ్యతలు చేపట్టగా, ఇప్పుడు ప్రస్తుతం అనుదీప్ దురిసేట్టి కొనసాగుతున్నారు. వీరిలో ఏ. గిరిధర్ అత్యధికంగా ఎక్కువ కాలం 4 సంవత్సరాల 21 రోజులు పాటు కలెక్టర్ గా పనిచేసి రికార్డు సృష్టించారు.

## వెంకటేశ్వర పల్లి గ్రామంలో ప్రజా బాట




**రాయపర్తి/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని వేంకటేశ్వర పల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ టెక్నికల్ డిఈ రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వ్యవసాయ బావుల వద్ద ఐరన్ స్టార్టర్ బాక్సులు ఉండకుండా, సర్వీస్ వైర్లకు నక్కులు లేకుండా ఉండేలా చూసుకోవాలని అన్నారు. స్టార్టర్లు ఆన్ చేసే టైం లో ఏదైనా టెస్టర్ తో పరిశీలించినట్లయితే ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని అన్నారున్ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ నటరాజ్, సబ్ ఇంజనీర్ ముజాఫర్, జేఎల్ఎం శ్రీను,దయాకర్, సురేందర్ సందీప్, వెంకన్న, పురుషోత్తం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారులు




**రాయపర్తి/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కూరగాయల పంట క్షేత్రాలను మంగళవారం ఉద్యాన శాఖ విస్తరణ అధికారి రాజర్షి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన శాఖ వరంగల్ జిల్లా నుండి కూరగాయలు సాగు చేసే రైతులకు ప్లాస్టిక్ మల్చింగ్ మీద 50% సబ్సిడీ,డ్రిప్ వేసుకునే సన్న చిన్నకారు రైతులకు 90%, దళిత గిరిజన రైతులకు 100%, ఇతరులకు 80% సబ్సిడీ పై ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మాయి శీలానికి వెలకట్టే పనిలో పెద్దమనుషులు....?

## -పెళ్లి సంబంధం చూస్తుండగా యువతీతో వివాహితుడు జంప్...?

**బయ్యారం/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఓ మారుమూల పల్లెటూరులో నివాసముంటున్న ఓ మైనర్ బాలికను మేజర్ అయ్యేవరకు గత తొమ్మిది సంవత్సరాలుగా లోబర్చుకొని ప్రేమ అంటూ మోసం చేస్తూ..ఓ వివాహితుడు ఆ యువతీతో శారీరిక వాంఛ తీర్చుకొని, తీరా పెళ్లి చేసుకోమంటే ముఖం చాటేస్తూ ఇంటికి తాళం వేసుకొని పరారైన సంఘటన జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అతనికి 41 సంవత్సరాలు,అతనికి బార్య ఇద్దరు పిల్లలు,ఆమెకు 24 సంవత్సరాలు,ఆ గ్రామంలో వివాహితుడి ఇంట్లో నిత్యం పనిచేస్తూ ఉండేది ఆ యువతీ.మైనర్ బాలిక నుండి మేజర్ అయ్యేంతవరకు గుట్టు చప్పుడు కాకుండా వివాహితుడు యువతీని లోబరుచుకొని శారీరక వాంఛ తీర్చుకుంటూ గర్భం వస్తే గర్భనిరోధక మందులు వాడుతూ అబార్షన్ చేయిస్తూ ఉండేవాడని సమాచారం. ఈ మధ్యకాలంలో ఆ మహిళకు వివాహం చేసేందుకు వారి తల్లిదండ్రులు రెండు,మూడు సంబంధాలు వేరే గ్రామాలలో వారి బంధువులు రావడంతో ఈ విషయం బాధితుడికి తెలిసి నువ్వు ఎలా పెళ్లి చేసుకుంటావో చూస్తా..నీతో కలిసి దిగిన ఫోటోలను వారికి పెడతా..నీకు వచ్చిన సంబంధాలు చెడగొడతా అని యువతీని బ్లాక్ మెయిల్ చేస్తూ తన కామ వాంఛను కొనసాగించేవాడని సమాచారం.గత డిసెంబర్ 28వ తారీఖున ఈ వివాహితుడు ఆ యువతీతో జంప్ అయ్యాడు.బాలిక కనపడకపోవడంతో యువతీ తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేస్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం.గత నెల 29న స్థానిక పోలీసులు వివాహితుడి ఫోన్ ట్రేసింగ్ చేసి బాలిక అడ్రస్ ను కనుక్కొని ప్రేమికుడిని,ఆ యువతీని స్థానిక పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తం తీసుకొచ్చి యువతీ తల్లిదండ్రులకు పోలీసులు అప్పజెప్పినట్లు సమాచారం.దీనితో భయపడిన వివాహితుడు తన స్వగ్రామానికి రాకుండా పెద్దమనుషుల సమక్షంలో జరిగిన తప్పుకు రాజీ చేసే ప్రయత్నంలో భాగంగా ఆ మహిళ శీలానికి వెలకట్టే పనులు కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఈ విషయం గ్రామంలో వైరల్ అవ్వగా ఈ లోపు పెద్ద మనుషులు ఈ నెల రెండు,మూడో తారీఖున రెండుసార్లు పంచాయితీకి కూర్చుని ఆ మహిళకు ఎలా న్యాయం చేద్దామని రహస్య చర్చలు చేసినట్లు వార్తలు వినబడుతున్నాయి.శీలానికి వెలకట్టే పనులలో పెద్దమనుషులు 50వేల నుండి 3 లక్షల వరకు పంచాయతీ చేస్తూనే ఉన్నట్లు సమాచారం.

### -చావైనా బతుకైనా అతనితోనే నా పెళ్లి కావాలి.

మోసం చేసి తనను లోబరుచుకొని శారీరకంగా 10 సంవత్సరాలు సహజీవనం చేస్తూ పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు..తీరా పెళ్లి చేసుకోమంటే గ్రామం వదిలి పారిపోయాడని,ఇంత జరిగాక తనను ఎవరు పెళ్లి చేసుకుంటారని, నేను వేరే పెళ్లి చేసుకుంటే సమాజం నా వంక వేలెత్తి చూపెడుతుందని,నా తల్లిదండ్రులకు నేను చెడ్డ పేరు తీసుకురానని కేసు పెడితే అనేక సంవత్సరాలు పడుతుందని,చనిపోతే అతని చేతిలో చనిపోతా...కేసు పెట్టను.న్యాయం ఎలా జరగదో నేను చూసుకుంటా..! బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.అతనిపై కేసు పెడితే సత్వరం న్యాయం జరుగుతుందని నమ్మకం లేదు.. అతనిని పెళ్లి చేసుకునే అంతవరకు ప్రేమికుడి ఇంటి ముందు ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధమైనట్లు సమాచారం.దీనితో ఆ గ్రామంలో ఈ సంఘటన చర్చని అంశంగా మారింది.యువతికి ఎలా న్యాయం చేయాలో ఆ గ్రామంలో పెద్దమనుషులకు కూడా అంతుచిక్కని విషయంగా మారింది.
దీనిపై ఎస్ఐ తిరుపతి వివరణ కోరగా గత డిసెంబర్ నెల 28న యువతీ తల్లిదండ్రులు మా బిడ్డ కనపడడం లేదని మిస్సింగ్ కేస్ పెట్టడంతో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మహిళ ట్రేస్ చేసి పట్టుకొని తల్లిదండ్రులకు అప్పజెప్పినట్లు వారు తెలిపారు.

# అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...

**దమ్మపేట /జనవరి6(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో నూతన అంగన్వాడీ భవనాలు, మండల కేంద్రాల్లో ప్రాజెక్ట్ కార్యాలయాల ఏర్పాటు కోసం ప్రభుత్వాన్ని కోరిన అశ్వారావుపేట ఎమ్మెల్యే
ఎమ్మెల్యే అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్ర శాసనసభలో మహిళా శిశు సంక్షమ శాఖకు సంబంధించిన అంశాలపై జరిగిన కీలక చర్చ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతమైన, ఆలోచనాత్మక ప్రసంగం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చిన ఆయన ప్రసంగం సభ్యుల ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు సరైన భవనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలు అద్దె గదుల్లో లేదా శిథిలావస్థలో ఉన్న పాత భవనాల్లో కొనసాగుతున్నాయని, వీటి వల్ల చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో నీరు చేరడం, ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు, కనీస మౌలిక వసతుల లేమి కారణంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని సభకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం పోషకాహార పంపిణీ కేంద్రాలుగా కాకుండా, చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి కీలకమైన కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చిన్నారులకు ప్రాథమిక విద్య, ఆరోగ్య పరీక్షలు, గర్భిణీ మహిళలకు సరైన పోషకాహారం, బాలింతలకు




అవసరమైన సంరక్షణ వంటి సేవలు సమర్థంగా అందాలంటే ప్రతి గ్రామంలో శాశ్వతమైన, సౌకర్యవంతమైన నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు.
అదేవిధంగా అంగన్వాడీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలంటే మండల స్థాయిలో పరిపాలనా బలోపేతం అవసరమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేకంగా ప్రాజెక్ట్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యాలయాల ద్వారా అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై పర్యవేక్షణ మెరుగుపడుతుందని, సిబ్బందికి అవసరమైన పరిపాలనా, సాంకేతిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల సంక్షమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని సాధించడంలో అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. సమర్థవంతమైన అంగన్వాడీ వ్యవస్థ ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.
ఈ అంశాలపై మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి సీతక్క వెంటనే స్పందించారు. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ జారె ఆదినారాయణ సభలో మాట్లాడిన అంశాలు సమంజసమైనవని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన అంగన్వాడీ భవనాల నిర్మాణం, మండల కేంద్రాల్లో ప్రాజెక్ట్ కార్యాలయాల ఏర్పాటు అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, చిన్నారుల సంక్షమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.
మంత్రి సీతక్క హామీతో సభలో చర్చకు ముగింపు పలికినప్పటికీ, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రసంగం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను శాసనసభ వేదికపై బలంగా వినిపించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే అశ్వారావుపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సామాజికవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.
అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి ద్వారా మహిళల ఆరోగ్యం, చిన్నారుల భవిష్యత్తు మరింత సురక్షితంగా మారుతుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి పునాది వేయనుందని పలువురు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవ మహిళా శిశు సంక్షమ రంగంలో కీలక మార్పులకు దారి తీస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 'ప్రజాబాట'

## భీమదేవరపల్లి ఏఇ లక్ష్మణ్ నాయక్




**భీమదేవరపల్లి/జనవరి6 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి విద్యుత్ డివిజన్ పరిధిలోని ముల్కనూర్ నరహరి తండాలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఇ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా నాలుగు చోట్ల వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేసినట్లు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణతో సహా నాలుగు ప్రదేశాలలో దెబ్బతిన్న కేబుల్‌ను మార్చినట్లు చెప్పారు. ప్రతి మంగళవారం, గురువారం, శనివారం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తాన్నారు. కార్యక్రమంలో ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఏడీఇ రాజేశ్వరరావు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు..

## -తహశీల్దార్ నాగరాజు.



**బయ్యారం/జనవరి 6(జర్నలిస్ట్ వార్త):** మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు. మండలంలోని జగ్గు తండా పంచాయతీ పరిధిలో ఉన్న పాఖల వాగును బుధవారం పరిశీలించారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినా అక్రమంగా ఇసుక తరలించినా కఠిన చర్యలు తీసుకోనడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే తమకు ఎవరైన ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ఉపేందర్, సందీప్, రెవిన్యూ సిబ్బంది, జీపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# నోటిఫికేషన్ కు పటిష్ట కార్యాచరణ.అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) పరిరక్షణతో పర్యావరణానికి మేలువెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో/జనవరి6(జర్నలిస్ట్ వార్త):**
చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) నోటిఫికేషన్ కు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు. వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లా అటవీ అధికారి వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీలో వెట్ ల్యాండ్ పరిమితి, జోన్ ఔట్ ఏరియా స్పష్టంగా తెలిసేలా సర్వే డిపార్ట్మెంట్ సహకారంతో కో ఆర్డినేట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ గ్రామాలలో చిత్తడి నేలను పరిధిలో వచ్చే పట్టా భూముల సర్వే నెంబర్లు స్పష్టంగా తెలిసేలా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. చిత్తడి నేలలు నోటిఫికేషన్ ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూయాజమాన్యులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో కొని పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. చిత్తడి నేలల భూ స్వభావ మార్పు చేయరాదని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్దాలను విడిచి



పెట్టడానికి వీలు లేదని అన్నారు. నీటి వనరుల ఎఫ్.టి.ఎల్. లో పట్టా భూములు ఏమైనా ఉంటే వరద లేని సమయాల్లో మాత్రమే వ్యవసాయం చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. జి.ఐ.ఎస్. కో ఆర్డినేట్స్ ఏర్పాటు చేసిన తర్వాత వెట్ లాండ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఎంపిడిఓ సమన్వయం చేసుకుంటూ గ్రామ సభ నిర్వహించి ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు, జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షంచేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ శాఖ సర్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ చిత్తడి నేలల్లో ఉన్న ఆక్రమణలను గుర్తించాలని అన్నారు. జిల్లా అటవీ అధికారి సిద్దార్థ



విక్రమ్ సింగ్ మాట్లాడుతూ నది, చిత్తడి భూముల సంరక్షణ కోసం ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని, వెట్ ల్యాండ్ గుర్తింపు, సంరక్షణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ కలెక్టర్ చైర్ పర్సన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చిత్తడి భూముల నోటిఫికేషన్ వల్ల ఎవరికి ఎటువంటి నష్టం ఉండదని అన్నారు. ప్రస్తుతం చిత్తడి నేలల్లో జియో ట్యాగింగ్ చేస్తున్నామని అన్నారు. చిత్తడి నేలల జోన్ ఆఫ్ ఇన్ఫ్యూలెన్స్ భూములలో ఎటువంటి ల్యాండ్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, రెసిడెన్షియల్ నిర్మాణాలు, నూతన పరిశ్రమల ఏర్పాటు అనుమతించరని, 100 పశువుల వరకు మేతకు, 5 కమ్యూనిటీ ఫిషింగ్ కార్యక్రమాలకు, స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, ఎఫ్డిఓ మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అదుపులోకి బ్లో ఔట్..!

## మూడు వైపుల నుంచి నీళ్లు వెదజల్లడంతో తగ్గుముఖం పడుతున్న మంటలు



**అమలాపురం,జనవరి6(జర్నలిస్ట్ వార్త):**
కోనసీమలో చెలరేగిన 'బ్లో ఔట్' మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది, అధికారులు తీవ్రం గా శ్రమిస్తున్నారు. కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలోని ఓఎన్జీసీ సైట్ వద్ద సోమవారం ఉవ్వెత్తు న ఎగసిపడిన మంటల తీవ్రత మంగళవారానికి స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. అగ్నికీలలపై 3 వైపుల నుంచి తీవ్ర ఒత్తిడితో కూడి వాటర్ అంబ్రెల్లా ప్రక్రియతో నీటిని వెదజల్లుతుండడంతో మంటలు అదుపులోకి వస్తున్నాయి.
**నిపుణుల బృందాల రాక:** ఢిల్లీ నుంచి డైరెక్టర్ టెక్నాలజీ అండ్ ఫీల్డ్ సర్వీసె?అబశ్రీశ్రీసకు చెందిన విక్రమ్ సక్సేనాతో సహా ఓఎన్జీసీ సీనియర్ మేనేజ్‌మెంట్, క్రైసిస్ మేనేజ్‌మెంట్(సీఎంటీ) బృందాలు ఓఎన్జీసీ మోరి–5 బావి వద్ద నియంత్రణ పనులు ప్రారంభించాయి. సమీపంలోని పంటకాల్వల నుంచి తాత్కాలికంగా కాల్వను తవ్వడం ద్వారా నీటిని సైట్ వద్దకు మళ్లిస్తున్నారు. సైట్ చుట్టూ చెరువుల మాదిరిగా తవ్వి అందులో అధిక సామ ర్థ్యం గల వాటర్ పంపులతో నీటిని మంటలపైకి వెదజల్లుతున్నారు. నిపుణుల బృందాలు బ్లో ఔట్ ప్రాంతం వద్ద 600 మీటర్ల పరిధిలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించారు. మంటలు స్వల్పంగా తగ్గుముఖం పట్టడంతో శబ్ధ కాలు ష్యం కూడా తగ్గింది. ఇరుసుమండ, చింతలపల్లి, లక్కవరం, గుబ్బలవారిపాలెం గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించారు. దీంతో పునరావాస కేంద్రంలో ఉన్నవారు ఇళ్లకు చేరుతున్నారు. ఈ బ్లో ఔట్ రిగ్ వద్ద కాలిపోయిన శకలాల(డెబ్రిషన్)ను తొలగించడానికి ప్రత్యేక రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

# చెట్లు కూల్చి మట్టిని దోచి ఎడారిగా మార్చే కుట్ర!




**అనుమతుల ముసుగులో ప్రకృతి హత్య**
**ప్రభుత్వ భూములపై అక్రమ తవ్వకాల బీభత్సం**
**రిజర్వాయర్ భవిష్యత్తుతో చెలగాటం**
**పచ్చని ప్రాణాలపై పగబట్టి దాడి!**

**హనుమకొండ బ్యూరో, ధర్మసాగర్/జనవరి6(జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములపై అక్రమ మట్టి తవ్వకాలు, భారీ వృక్షల నరికివేతతో పర్యావరణ విధ్వంసం యథేచ్ఛగా కొనసాగుతోంది. సర్వమతాలకు నిలయంగా పేరుగాంచిన ధర్మసాగర్ రిజర్వాయర్ సమీపంలోని 1275 సర్వే నెంబర్ ప్రభుత్వ భూముల్లో, అనుమతులు ఉన్నప్పటికీ ం ఉన్న అనుమతులకు మించిన స్థాయిలో మట్టిని తరలిస్తూ ప్రకృతిని నిర్దాక్షణ్యంగా దోచుకుంటున్నారని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
**అధికారుల నిర్లక్ష్యమే అక్రమార్కులకు వరం**
ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపమే అక్రమార్కులకు అడ్డంకులేని అవకాశంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. భారీ యంత్రాలతో మట్టి పొరను పూర్తిగా తొలగిస్తూ, దశాబ్దాలుగా పెరిగిన పెద్ద చెట్లను నరికివేయడంతో ఆ ప్రాంతం పచ్చదనాన్ని కోల్పోయి ఎడారిలా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
**పర్యావరణానికి తీరని నష్టం**
అనుమతుల పేరుతో సాగుతున్న ఈ అక్రమ తవ్వకాలు ధర్మసాగర్ ప్రాంత పర్యావరణ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం



చేస్తున్నాయని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.
భారీ వృక్షల నరికివేతతో జీవ వైవిధ్యం నశించిపోతోందని, పక్షులు, చిన్న జంతువుల సహజ నివాసాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయని పేర్కొంటున్నారు. మట్టి పొర తొలగింపుతో భూగర్భ జలాల రీచార్జ్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని, దీని ప్రభావం రానున్న రోజుల్లో తీవ్ర తాగునీటి కొరతగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
**రిజర్వాయర్‌కు పెనుముప్పు**
ధర్మసాగర్ రిజర్వాయర్‌కు అతి సమీపంలోనే ఈ అక్రమ తవ్వకాలు కొనసాగడం మరింత ఆందోళన



తేది: 05.01.2025.

శ్రీయుత గౌరవనీయులైన హనుమకొండ జిల్లా కలెక్టర్ గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా,
విషయం: ధర్మసాగర్ రిజర్వాయర్ కు అనుకుని ఉన్న గుట్టలలో జరిగే మైనింగ్ గూర్చి.

మేము అనగా ధర్మసాగర్ గ్రామస్తులము తమరితో మనవి చేయునది ఏమనగా,
అయ్యా,
ధర్మసాగర్ రిజర్వాయర్ కు ఆనుకొని ఉన్న గుట్టలను, గుట్ట మట్టిని లీజింగ్ పేరు తో అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. అనుమతికి మించి తవ్వకాలు చేస్తున్నారు. దీనివల్ల సహజ సిద్ధంగా ఏర్పడిన పర్యాటక ప్రాంతం, రిజర్వాయర్, గుట్టలను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారు. గుట్టలో మతాలకు అతీతంగా పలు దేవాలయాలు నిర్మితమై ఉన్నాయి. ఈ తవ్వకాలతో ఈ ఆలయాలకు ప్రమాదం ఏర్పడనుంది. అక్రమ తవ్వకాలను ఆపేసి పర్యాటక ప్రాంతాన్ని దేవాలయాలను కాపాడాలని కోరుతున్నాం.
మట్టిని తవ్వేందుకు మా గ్రామానికి చెందిన శాతబోయిన రాజ్ కుమార్ అను మట్టి వ్యాపారి మండల తహశీల్దార్ మరియు మైనింగ్ అధికారులను తప్పుదోవపట్టిస్తూ మట్టి తరలించడానికి అనుమతి పొందాడు. ఇట్టి మట్టి తవ్వడానికి చాలా కాలం నుండి ఉన్న వృక్షాలను తొలగించారు. గుట్టకు ఉన్న గుండ్లను తీసి ప్రక్కకు పడేస్తున్నారు. ఇట్టి భూమి సీలింగ్ భూమి మరియు ఇట్టి స్థలం ధర్మసాగర్ రిజర్వాయర్ కు అనుకుని ఉంది. దీని వలన ధర్మసాగర్ రిజర్వాయర్ కు ప్రమాదం పొంచి ఉన్నది.
కావున ఇట్టి మట్టి అనుమతులను రద్దు చేసి ధర్మసాగర్ రిజర్వాయర్ సహజ సంపదను కాపాడాలని మా గ్రామస్తులందరము కోరుతున్నాము. Survey No: 1275

ఇట్లు,
ధర్మసాగర్ గ్రామస్తులము
గ్రామం,మండలం ధర్మసాగర్,
జిల్లా హనుమకొండ,
9177445854
8309870494

GRIEVANCE CELL

కలిగిస్తోంది. ఇది కేవలం నేటి సమస్య కాదని, తరతరాల భవిష్యత్తుతో చెలగాటం ఆడే చర్యగా గ్రామస్థులు అభివర్ణిస్తున్నారు.
**కలెక్టర్‌కు ఫిర్యాదు**
ఈ వ్యవహారంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలంటూ ధర్మసాగర్ గ్రామస్తులు హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
**లీజు రద్దు చేయాలి**
ప్రభుత్వ భూములపై ఇచ్చిన లీజును తక్షణమే రద్దు చేయాలని, పర్యావరణ విధ్వంసానికి కారణమైన వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.
ఈ ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందోనన్నది ఇప్పుడు ధర్మసాగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది
హనుమకొండ జిల్లా మైనింగ్ ఏడి రవిశంకర్ వివరణ కోరగా ధర్మసాగర్ తాసిల్దార్ సదానందం ఎన్ఓసి ఇవ్వడం ద్వారానే పర్మిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.